క్లుప్తంగా

సిరులతల్లికి సహస్ర తులసిపూజ



సహస్ర తులసి పూజలో కనకమహాలక్ష్మి

దాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మికి గురువారం ఘనంగా సహస్ర తులసిపూజ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. అలాగే త్రికాల పంచామృతాభిషేక సేవలోనూ పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. పై ప్రత్యేక పూజలో పరోక్ష పద్ధతిలో పాల్గొనే ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్806081లో చెల్లించవచ్చు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, పలువురు ధర్మకర్తలు, ఏఈవో వెంపలి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు క్షీరాభిషేక సేవ..

కనకమహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులను లేదా ఇద్దర్ని అనుమతించనున్నారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు 0891–2566514, 2711725 నంబర్లలో సంప్రదించవచ్చు.

'పోరుబాట వీడిన నేతలు'

దాబాగార్డెన్స్: ప్రత్యేక హోదా కోసం గతంలో ఉద్యమించిన నేతలు ఇప్పుడు పోరుబాట వీడారని మాజీ బీజేవైఎం నాయకుడు, భారతీయ రాష్ట్ర సమితి నేత జగన్ మురారీ ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హోదా కోసం ఉద్యమించారని, అధికారంలోకి వచ్చాక దాని ఊసే లేదని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటూ బీజేపీతో దోస్తీ వదులుకుని 2018 నుంచి ధర్మపోరాట దీక్షలు చేశారని, ప్రతిపక్షంలోకి వచ్చాక కేంద్రంపై పోరాడ లేదన్నారు. పవన్ కల్యాణ్ 2014లో టీడీపీ, బీజేపీతో పొత్తు, ఆ తర్వాత పొత్తు నుంచి బయటికి వచ్చి కేంద్రంపై గట్టిగా మాట్లాడారు. 2 పాచిపోయిన లడ్లు ఇచ్చారన్నారు. 2019 ఎన్నికల్లో బీఎస్పీ, వామపక్షాలతో కలిసి ఎన్నికలకు వెళ్లి మాయావతిని ప్రధానిని చేయాలన్నారని తెలిపారు. ఎన్నికలైన కొద్ది నెలలకే మళ్లీ బీజేపీతో పొత్తు పెట్టుకుని మోదీ వంటి బలమైన నాయకుడు దేశానికి అవసరం అన్న వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ నాయకుడిగా కచ్చితంగా ఆంధ్ర ప్రయోజనాల కోసం మాత్రమే పని చేస్తానని చెప్పారు.

బాబా ఆలయ హుండీ ఆదాయం రూ.6.53 లక్షలు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న శ్రీహరి సేవా సంఘం సభ్యులు

సీతమ్మధార: జీవీఎంసీ 14వ వార్డు నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని మహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప, షిర్డీసాయిబాబా దేవాలయంలో గురువారం హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఆలయ ఈవో పైలా శేఖర్‌బాబు నేతృత్వంలో జగన్నాథ స్వామి ఆలయ ఈవో రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీహరి సేవా సంఘం సభ్యులు ఆదాయం లెక్కించారు. 90 రోజులకు గానూ రూ.6.53 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో శేఖర్‌బాబు తెలిపారు.

బోట్ డ్రైవర్ మృతి కేసులో ఇద్దరి అరెస్టు

అల్లిపురం: ఫిషింగ్ హార్బర్ డ్రైవర్ మృతి కేసులో ఇద్దరు వ్యక్తులను వన్‌టౌన్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వన్‌టౌన్ సీఐ రేవతి తెలిపిన వివరాల ప్రకారం ఫిషింగ్ హార్బర్ రెండవ నంబరు జెట్టీలో మంగళవారం రాత్రి బోట్ డ్రైవర్ మృతి చెందాడు. ఈ కేసులో పెయిందొరపేటకు చెందిన వాసుపల్లి రాము, సురపతి కనకరాజులను గురువారం ఉదయం ఫిషింగ్ హార్బర్‌లో అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

అంబికాబాగ్‌కు నూతన కాంతులు

- పెళ్లిపీటలెక్కనున్న సీతారాములు
- ప్రత్యేక పూజలు, హోమాలకు ఏర్పాట్లు
- సీతారామచంద్రాలయంలో నవమి వేడుకలు
- 31 వరకు స్వామి కల్యాణోత్సవాలు



సీతారామచంద్రాలయం



చంద్రమణీదేవి పూజించిన విగ్రహాలు

దాబాగార్డెన్స్: జగదభిరాముడు శ్రీరాముడు జానకిని పరిణయమాడే సుముహూర్తం సమీపించడంతో జగదాంబ జంక్షన్ సమీపాన మహారాణిపేట అంబికాబాగ్ రామాలయంలో కల్యాణం ఏర్పాట్లు ఊపందుకున్నాయి. సీతారాముల కల్యాణ మహోత్సవాలను కనుల పండువగా నిర్వహించేందుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. నిర్వాహకులు ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు మిరుమిట్లు గొలిపే దీపాలంకరణ చేపట్టారు.

కార్యక్రమాలివీ..

శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఈ నెల 31 వరకు స్వామి కల్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ ఉదయం స్వామికి విశేష ఆరాధన, సహస్రనామార్చన, సాయంత్రం వేళల్లో విశేష ఆరాధన, హారతులు నిర్వహించనున్నారు. ఈ నెల 30 ఉదయం 5 గంటలకు స్వామి ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకాలు జరపనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 వరకు స్వామి కల్యాణం అత్యంత వైభవంగా చేపట్టనున్నారు. 31న శ్రీరామ పట్టాభిషేకం జరుగుతుంది. కల్యాణం చేయించుకోదలిచే భక్తులు 0891–2528645, 2566514 నంబర్లలో సంప్రదించవచ్చు.

ఆలయంలో జరిగే నిత్యపూజలు..

శ్రీరాముని జన్మనక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం రోజున ప్రతి నెలా సీతారామచంద్రస్వామికి, లక్ష్మణ స్వామికి, హనుమంతుల వారికి పంచామృతాభిషేకాలు నిర్వహిస్తున్నారు. శ్రీరాముని నిత్యపూజ, సహస్రార్చన, అష్టోత్తరం, శ్రావణమాస విశేష కుంకుమార్చన, గోపూజ, సహస్ర దీపాలంకరణ, కల్యాణం, పట్టాభిషేకం, హనుమంతునికి తమలపాకుల పూజ, సింధూర పూజ, అప్పాల పూజ, పంచామృతాభిషేకం, హనుమత్ జయంతి, హనుమత్ వ్రతం, సీతాదేవికి సహస్ర కుంకుమార్చన, అష్టోత్తర కుంకుమార్చనలు నిర్వహించనున్నారు.



సీతారామచంద్రస్వామి

'పాత్రికేయుల భద్రతకు చర్యలు తీసుకోవాలి'

మహారాణిపేట : సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని గురువారం వర్కింగ్ జర్నలిస్టులు నిర్వహించారు. దేశవ్యాప్తంగా సేవ్ జర్నలిజం డే పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు జిల్లాలోని ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, గతంలో అమలు చేసిన రాయితీలను పునరుద్ధరించాలని కోరారు. ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు రావులవలస రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు కె.రాము, కిల్లి ప్రకాష్, విస్సా కుమార్, కమలాద్దీన్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునకు వినతిపత్రం సమర్పిస్తున్న జర్నలిస్టులు

27న మార్కెట్లకు వేలం పాట

జగదాంబ: జీవీఎంసీ జోన్–4 సూర్యాబాగ్ కార్యాలయంలో ఈనెల 27న వివిధ మార్కెట్లకు సంబంధించి వేలం పాటలు నిర్వహిస్తున్నట్టు జోనల్ కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. జోన్ పరిధి 12 వార్డుల్లో ఉన్న మార్కెట్లు, జీవీఎంసీ దుకాణాలు, కళ్యాణ మండపాలు, పార్కుల ప్రవేశ రుసుములు, చెట్ల ఫలసాయానికి సంబంధించి ఈ ఏడాది మార్చి 1 నుంచి 2024 మార్చి 31 వరకు గుత్తేదారుకు ఇచ్చే విషయమై వేలం వేయడానికి చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వేలంలో పాల్గొనే ఆసక్తి ఉన్నవారు ఈనెల 27 ఉదయం 11 గంటలకు జీవీఎసీ జోన్–4 సూర్యాబాగ్ కార్యాలయంలో హాజరు కావాలని జెడ్సీ కోరారు.

పరిశుభ్రతే లక్ష్యంగా ముందుకు సాగాలి

జగదాంబ: బ్లాక్‌స్పాట్లు పరిశుభ్రంగా ఉంచాలని జీవీఎంసీ జోన్–4 కమిషనర్ కె.శివప్రసాద్ అన్నారు. గురువారం ఆయన జోన్ పరిధిలో పూర్ణా మార్కెట్, పాతపోస్టాఫీసు ప్రాంతాల్లో పర్యటించారు. స్వచ్ఛ సంకల్పంలో భాగంగా పరిశుభ్రతే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని.. పరిశుభ్రతకు పెద్దపీట వేయాలన్నారు. ప్రధానంగా రహదారులు పరిశుభ్రంగా ఉండాలన్నారు. పారిశుద్య కార్మికులు ఉదయాన్నే చెత్తను యార్డుకు తరలించాలన్నారు. క్లాప్ వాహనాలు ప్రతి ఇంటికి తిరిగితే చెత్త బయటికి రాదన్నారు. సెక్రటరీలు వాహనాల బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం వార్డులో అన్ని ప్రధాన రహదారుల్లో ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



పాతపోస్టాఫీసు వద్ద చెత్త ఎత్తిస్తున్న జెడ్సీ శివప్రసాద్

ఆట పరికరాల వితరణ



అబిడ్‌నగర్ పార్కులో ఆట పరికరాలను ప్రారంభిస్తున్న అహ్మద్ అష్రఫ్

సీతంపేట: అస్క్ ఫౌండేషన్ ట్రస్టీ అబ్దుల్ అహ్మద్ అష్రఫ్ అబిడ్‌నగర్ పార్కుకు స్లైడ్ కమ్ లేడర్‌ను అందజేశారు. పిల్లల ఆట పరికరాలను గురువారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో అబిడ్‌నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కిషోర్, ఖాన్, ఎస్‌వీఆర్ ప్రసాద్, ఎస్.ఎస్.మూర్తి, ఎం.వెంకటరావు, పిల్లలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

ఆరిలోవ: స్వాతంత్య్ర సాధనలో భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని కార్మిక హక్కుల కోసం పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ పిలుపు నిచ్చారు. ముడసర్లోవ ప్రాంతం హెచ్‌పీసీఎల్ స్కిల్ డెవెలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఎదురుగా సాయి భగత్‌సింగ్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్ర పటానికి కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్య్ర సమరంలో భగత్‌సింగ్ అతి చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేశారన్నారు. ప్రస్తుతం దేశంలో మోదీ ప్రభుత్వం సహజ వనరులను, ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లపరం చేస్తుందని ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయన్నారు. దీంతో కుటుంబాలను పోషించుకోవడానికి ఎక్కువ మంది యువత ఆటో కార్మికులుగా గడుపుతున్నారన్నారు. అలాంటి వారిని కూడా ప్రభుత్వం ఆదుకోవడం లేదన్నారు. పన్నుల రూపంలో అదనపు భారం విధిస్తున్నారన్నారు. అనంతరం హెల్త్‌సిటీలో పినాకిల్ ఆస్పత్రి ముందు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో స్టాండ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీను, కార్యదర్శి రమణ, సభ్యులు పాల్గొన్నారు.



ముడసర్లోవ ఆటో స్టాండ్‌లో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

బీసీల సభ జయప్రదానికి పిలుపు

సీతంపేట: బీసీల డిమాండ్ల సాధనకు ఈ నెల 25న రాజమహేంద్రవరంలో తలపెట్టిన 'హలో బీసీ–ఛలో రాజమహేంద్రవరం' సభను జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గానరేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని, 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పిళ్లా నివాస్, రాష్ట్ర ప్రచార కమిటీ ఇన్‌చార్జి పిళ్ల దినేష్‌కృష్ణ, రాష్ట్ర స్టూడెంట్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి చిన్ని కిషోర్ యాదవ్, జిల్లా మహిళాధ్యక్షురాలు సత్యలత, నరేష్, కలపర్తి లక్ష్మి, ఆనచంద్రప్రసాద్ తదితరులు సంఘీభావం తెలిపారు.

నేత్రపర్వంగా భద్రావతి సమేత భావనారుషి కల్యాణం



సుముహూర్త ఘట్టం నిర్వహిస్తున్న గురుస్వామి



కల్యాణంలో పాల్గొన్న పద్మశాలి దంపతులు

సీతంపేట: పద్మశాలీల కులదైవం, సృష్టికే వస్త్ర నిర్మాణ ప్రదాతైన భద్రావతి సమేత భావనారుషి స్వామి వార్ల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘం సీతంపేట శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక దుర్గాగణపతి ఆలయం వెనుక వీధిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 200 మంది పద్మశాలి దంపతులు కల్యాణాన్ని తిలకించి తరించారు. రాజమహేంద్రవరానికి చెందిన ఆమంచి ఆంజనేయ గురుస్వామి మంత్రోచ్ఛారణల నడుమ స్వామి వారి కల్యాణం కనుల పండువగా జరిగింది. సుముహూర్తం, మాంగల్య ధారణ, తలంబ్రాల ఘట్టాలు కళ్లకు కట్టినట్టు చూపారు. కల్యాణంలో ప్రతి ఘట్టం విశిష్టత, అందులో దాగి ఉన్న ఆంతర్యాలను భక్తులకు వివరించారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలిచ్చిన పద్మశాలి కులస్తులకు తీర్థప్రసాదాలు, తలంబ్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సుమారు 5 వేల మందికి అన్నదానం చేశారు.

సాయంత్రం మేళతాళాలతో సీతంపేట పురవీధుల్లో భద్రావతి సమేత భావనారుషి స్వామి ఉత్సవమూర్తులను ఊరేగించారు. అడుగడుగునా భక్తులు టెంకాయలు కొట్టి హారతులిచ్చి స్వామికి నీరాజనాలు సమర్పించారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ స్వామివారిని దర్శించి పూజలు చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు గుదే రాజు, ఉపాధ్యక్షుడు బేత అప్పాజీ, కార్యదర్శి వానపల్లి లక్ష్మణ్‌కుమార్, కోశాధికారి దొడ్డి వాసు, పద్మశాలి కుల పెద్దలు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న గిరిజన పూజారులు



సింహగిరిపై గిరిజన పూజారులు

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని గురువారం అల్లూరి సీతారామారాజు జిల్లాలోని పలువురు గిరిజన పూజారులు దర్శించుకున్నారు. ఆ జిల్లాలోని పలు గ్రామా ల్లో విశ్వ హిందూ పరిషత్ ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి ఆలయాల్లో వీరంతా పూజారులుగా ఉన్నారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలోని టీటీడీ నిర్మిస్తున్న 163 ఆలయాల్లో కూడా వీరంతా పూజారులుగా విధులు నిర్వహించనున్నారు. ఈ తరుణంలోనే శుక్రవారం భీమిలిలో జరిగిన ఒక సమావేశానికి వచ్చిన వీరంతా తొలుత సింహాచలంలో స్వామివారిని దర్శించుకున్నారు. సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అల్లూరి జిల్లాలోని ఆలయా ల నిర్మాణాల పర్యవేక్షకుడు రాంబాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ మురళి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రామజోగిపేట ఘటన దురదృష్టకరం



మృతి చెందిన బాలలను పరిశీలిస్తున్న డాక్టర్ అశోక్‌కుమార్, గొండు సీతారామ్



చికిత్స పొందుతున్న వారిని పరిశీలిస్తున్న కేజీహెచ్ సూపరింటెండెంట్, సీతారామ్

మహారాణిపేట : నగరంలోని రామజోగిపేటలో గురువారం తెల్లవారు జామున భవనం కూలి మృతి చెందిన ఎస్.అంజలి (15), ఎస్.దుర్గాప్రసాద్ (17) మృతదేహాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారామ్ గురువారం కేజీహెచ్ మార్చురీకి వెళ్లి పరిశీలించారు. అనంతరం సంతాపం వ్యక్తం చేశారు. సీతారామ్‌తో పాటు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, ఏఆర్ఎంవో డాక్టర్ జగదీష్ తదితరులు కూడా మృతదేహాలను పరిశీలించారు. శవ పరీక్షలు నిర్వహించి బంధువులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సీతారామ్ ఆదేశించారు. ఇదే ప్రమాదంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న తల్లిదండ్రులను క్యాజువాలిటీకి వెళ్లి పరామర్శించారు. ఇద్దరు పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు భగవంతుడు మానసిక స్థైర్యం కల్పించాలని సీతారాం అన్నారు. సందర్శించిన వారిలో ఏఆర్ఎంవో కేవీ అరుణాదేవి, ఆస్పత్రి వన్‌స్టాప్ సెంటర్ ప్రతినిధులు జి.శరణ్య, మాలతి, డాక్టర్ జగ్గారావు, కె.ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

క్షతగాత్రులకు యువసేన సాయం

రామజోగిపేటలో మూడంతస్తుల భవనం కూలిన ఘటనలో గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వారిని యువసేన ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు పీలా హరిప్రసాద్ గురువారం పరామర్శించారు. తీవ్ర గాయాలపాలైన రామారావు, కళ్యాణిలకు రక్తం సరఫరా చేసే విషయంలో హరిప్రసాద్ చొరవ చూపించారు. అలాగే సంఘటనా స్థలానికి చేరుకుని మంచినీళ్ల బాటిళ్లు, ఆహారం సరఫరా చేశారు. సహాయక బృందాలకు అల్పాహారం అందజేశారు.

పలువురు పరామర్శ

దాబాగార్డెన్స్: రామజోగిపేటలో ఇల్లు కూలిన ప్రాంతాన్ని పలువురు నాయకులు పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు సీతంరాజు సుధాకర్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ, వార్డు కార్పొరేటర్ ఉరుకిటి నారాయణరావు, వార్డు అధ్యక్షుడు పీతల వాసు, బీసీ సెల్ అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్, టీడీపీ నాయకుడు గండి బాబ్జీ, సీపీఎం, సీపీఐ నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై ఆరా తీశారు. బాధితులను పరామర్శించారు.



శిథిలమైన భవనాన్ని వార్డు కార్పొరేటర్ నారాయణరావుతో కలిసి పరిశీలిస్తున్న కమిషనర్

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

అల్లిపురం: మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న చలో ఢిల్లీ (కార్మిక, కర్షక సంఘర్ష్ ర్యాలీ) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పి.వెంకటరెడ్డి, కె.ఎం.కుమార్ మంగళం, పి.మణి, కార్యదర్శి బి.జగన్ చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ అత్యంత ధనవంతులైన అదానీ, అంబానీ వంటి వారి సేవలో మోదీ ప్రభుత్వం మునిగి తేలుతుందని ఆరోపించారు. కార్మిక చట్టాల్లో మార్పులు చేసి లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను నాశనం చేస్తున్నారని అన్నారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్‌లపై పన్నులు పెంచి సంవత్సరానికి మూడున్నర లక్షల కోట్ల భారం ప్రజలపై మోపుతున్నారని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూ, ఏఐకేఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న లక్షలాది మందితో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 2024 ఎన్నికల్లో మోదీ విధానాలను ఓడించే విధంగా ఈ ఉద్యమం సాగుతుందన్నారు.



చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

పేద విద్యార్థులకు అండగా జగనన్న

అల్లిపురం: పేద విద్యార్థులకు అండగా జగనన్న నిలుస్తున్నారని వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి కర్రి నీలకంఠం, పార్లమెంట్ జిల్లా కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్ అన్నారు. విద్యా దీవెన ద్వారా లబ్ధి పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం 33వ వార్డు గౌరీవీధి సచివాలయంలో తంబ్ అప్‌డేటింగ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు తమ పిల్లల ఉన్నత చదువుకు, బంగారు భవిష్యత్తుకు దోహద పడుతున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు నీలకంఠం, బొడ్డేటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి త్రైమాసికానికి జమ అవుతున్న ఫీజు వెంటనే కళాశాలలో కట్టాలని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధి కొడమంచిలి శ్రీను, సచివాలయ అడ్మిన్లు పీవీ కిరణ్ కుమార్, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



గౌరీవీధి సచివాలయంలో తంబ్ వేస్తున్న జగనన్న విద్యాదీవెన లబ్ధిదారులు

అనధికార పార్కింగ్ తొలగింపు

జగదాంబ: ఎట్టకేలకు పూర్ణామార్కెట్ వెనుకగేటు వద్ద అనధికార పార్కింగ్‌ను వన్ టౌన్ ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ఇక్కడ ఇష్టానుసారం చేస్తున్న పార్కింగ్‌తో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో 'లోపలికి వెళ్లేదెలా..' అనే శీర్షికతో 'సాక్షి'లో కథనం ప్రచురింపబడడంతో వన్‌టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ భాస్కరరావు సిబ్బందితో వచ్చి అనధికార పార్కింగ్‌ను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారులు, మార్కెట్ సముదాయాల గేట్ల ఎదుట ఇష్టానుసారం పార్కింగ్ చేస్తే అపరాధ రుసుము విధిస్తామని హెచ్చరించారు. అదే విధంగా దుకాణదారులు కూడా తమ దుకాణాలకు వచ్చే వినియోగదారుల వాహనాలు దుకాణాల ముందే పెట్టుకోమని చెప్పాలని సూచించారు.



అనధికార పార్కింగ్‌కు అనుమతి లేకపోవడంతో ఖాళీగా కనిపిస్తున్న పూర్ణామార్కెట్ వెనుక గేటు ప్రాంతం

స్ఫూర్తిప్రదాత పిళ్లా రామారావు

సీతంపేట: విద్యావేత్త, స్వాతంత్య్ర సమరయోధుడు పిళ్లా రామారావు సంస్మరణ సభ గురువారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ శాంతం, దరహాసం, ఓర్పు, సహనం, వినయం గల మహామనీషి అని కొనియాడారు. ప్రముఖ విద్యావేత్తగా, సేవా ప్రముఖుడిగా వినతికెక్కిన వ్యక్తని, ఎందరికో రామారావు స్ఫూర్తినిచ్చారని ప్రశంసించారు. సభాధ్యక్షుడు ఆచార్య వి.బాలమోహన్‌దాస్, ప్రయాగ మురళీమోహన్, ఏవీఎన్ శెట్టి, ఆచార్య పి.సోమరాజు, రచయిత డి.వి.సూర్యారావు పాల్గొన్నారు.